Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ···· Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 173 పేజీలు 8 వెల : 5 శనివారం 02 జనవరి 2026









-2లో

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

**అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ**


**గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'**

**డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల**

ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు.

# ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన చంద్రబాబు

**హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడి**



అమరావతి: రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం చేరుకోవడంలో ఈ ఏడాది మరెన్నో అడుగులు పడాలని ఆకాంక్షించారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు. ఎన్నో మైలురాళ్లను చేరుకుందని.. అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు నాంది పలికిందని గుర్తు చేశారు. ఇది ఒక సంవత్సరం కాదు.. నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు అని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలు, సమస్యలు, సవాళ్లను అధిగమించా మని చెప్పారు. 2026లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగనుందన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని చెప్పారు.మరోవైపు సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలి సూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్విట్ చేశారు. అరకు లోయలో సూర్యోదయం వీడియోలు సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిబద్ధులైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి నేతృత్వంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, శాసన సభాపతి, ఉప సభాపతి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం సమష్టిగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన రథం సక్రమ మార్గంలో పరుగులు తీయడంలో భాగస్వాములైన చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్యకార్యదర్శులు, హెచ్ ఓ డీలు, జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అందరూ మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ఐఏఎస్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమైన డీజీపీ, ఏడీజీ, ఐజీలు, రేంజ్ డీఐజీలు, సిటీ పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఏఎస్పీలు, డివిజన్, సర్కిల్ అధికారులు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, రిజర్వ్, బెటాలియన్ సిబ్బంది, హోమ్ గార్డులకి మనస్ఫూర్తిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విపత్తు నిర్వహణ దళాలు, అగ్నిమాపక సిబ్బందికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.



-2లో

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

**చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా**

**కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం**

నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు.



-2లో

## రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు**

**బిఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కెటిఆర్**



-2లో

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

**భారీగా సాగిన మద్యం అమ్మకాలు**

**డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం**

## నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

**ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య**



-2లో



-2లో

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

**పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు**



-2లో

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్**

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు!

పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది.

విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు.



హైదరాబాద్:గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్‌ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు

మిగతా 2లో



## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల

**స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి**

హైదరాబాద్: కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

అమరావతి:గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

నెల్లూరు: కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయాణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం – 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారని ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.


## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్



సిద్దిపేట: పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పా పూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷–లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత
రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు.
మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం



హైదరాబాద్: క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు–ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.
ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు!



కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్ధతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం–నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷–లాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం
పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు
హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

## స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి

న్యూఢిల్లీ: నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.
స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు–జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య

నంద్యాల: కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారుణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు



హైదరాబాద్: రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు
దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

హైదరాబాద: ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత

ముంబై: నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా
ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

# స్కిన్ కేర్‌తో.. కొరియన్ గ్లాసీ లుక్ సొంతం చేసుకోండి..!





కొరియన్ సినిమాలు, సిరీస్‌లు అంటే యువతలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇక కొరియన్ అమ్మాయిల అందానికి ఎట్రాక్ట్ అవ్వనివారుండరు. అమ్మాయిలందరికీ.. కొరియన్ భామల్లా గ్లాసీ స్కిన్ సీక్రెట్‌తో మెరిసిపోవాలని కోరుకుంటారు. కొరియన్స్‌లా మృదువైన, స్పాట్‌లెస్ బ్యూటీ పొందడానికి స్కిన్‌కేర్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అందాన్ని సంరక్షించుకోవడానికి.. కొరియన్స్ ఎలాంటి స్కిన్‌కేర్ పాటిస్తారో ఈ స్టోరీలో చూద్దాం.?

బియ్యం కడిగిన నీళ్లు.. మనం ముఖం శుభ్రం చేసుకోవడానికి ఫేస్‌వాష్‌లు, రకరకాల సబ్బులు వాడుతుంటాం. కాని కొరియన్ అమ్మాయిలు మాత్రం రైస్ వాటర్‌ను ఫేస్ వాష్‌గా వాడుతుంటారు. రైస్‌వాటర్ చర్మాన్ని ఎక్కువకాలం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది న్యాచురల్ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీరు రైస్ వాటర్ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు నీటిలో ఒక చెంచా బియ్యం వేసి అరగంట నాననివ్వాలి. ఆ తర్వతా నీటిని వడకట్టి ముఖం శుభ్రం చేసుకోండి. ఈ నీటిని ఫేస్‌వాష్‌గా ఉపయోగిస్తే.. ముఖం తేమగా, హైడ్రేట్‌గా ఉంటుంది.

గ్రీన్‌టీ.. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడమే కాకుండా చర్మాన్ని డిటాక్సిఫై చేస్తుంది. గ్లాస్ నీటిలో రెండు టీ స్పూన్ల గ్రీన్ టీ పొడి వేసి మరిగించి చల్లారనివ్వాలి. దీన్ని బ్రిడ్జ్ ఐస్ క్యూబ్ ట్రేలో పోసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఈ ఐస్ క్యూబ్స్‌తో చర్మంపై బాగా మసాజ్ చేస్తే రంధ్రాలు తెరుచుకుని అందులోని మలినాలు విడుదలవుతాయి. ఇది కళ్లు, ముఖం వాపులు తగ్గి చర్మం కాంతివంతంగా, మెరిసిపోతుంది.?

తేనె, నిమ్మరసం మాస్క్.. నిమ్మరసం, తేనె మాస్క్.. చర్మంపై పేరుకున్న మలినాలను, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. తేనె చర్మానికి తేమనందిస్తుంది. నిమ్మరసం టాన్ తొలగించి, స్కిన్ టోన్ లైట్ చేస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మృదువుగా మర్దన చేయండి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ అప్లై చేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.




గ్లోయింగ్ స్కిన్.. కొరియన్ మహిళలు తమ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుకోవడానికి పెరుగును ఎక్కువగా ఉపయోగిస్తారు. చర్మ సంరక్షణలో పెరుగు చాలా ముఖ్యమైన భాగం. పావు టేబుల్ స్పూన్ కస్తూరి పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు కలపండి. తర్వాత మృదువుగా మసాజ్ చేసి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది పొడి చర్మం ఉన్నవారి సహాయపడుతుంది.పెరుగు చర్మాన్ని హైడ్రేట్‌గా, తేమగా ఉంచుతుంది.

బంగాళదుంప.. స్కిన్ కేర్, ఫేస్ కేర్ అని చెప్పినప్పుడు మన దృష్టి అంతా ముఖంపైనే ఉంటుంది తప్ప కళ్ల గురించి పెద్దగా ఆలోచించం. బంగాళదుంపను తొక్క తీసి.. సన్న ముక్కలుగా కట్ చేయండి. వీటిని కళ్లపై ఉంచి రెస్ట్ తీసుకోండి. ఇలా చేస్తే.. కళ్లు రిలాక్స్ అవుతాయి, డార్క్‌సర్కిల్స్ దూరం అవుతాయి.

నైట్ మాస్క్.. కొరియన్లు.. రాత్రిపూట నిద్రపోయే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకుని.. ఆలోవెరా జెల్‌ను అప్లై చేసుకుంటారు. ఆ మరిసటి రోజు చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటారు. ఈ స్కిన్‌కేర్ చర్మ గాయాలు, నల్ల మచ్చలు, దురదలు, చర్మం సమస్యలను నయం అవుతాయి. కలబంద చర్మానికి పోషణ అందిస్తుంది.

షీట్‌మాస్క్.. కొరియన్ మహిళల చర్మ సంరక్షణలో షీట్ మాస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ షీట్ మాస్క్‌లు చర్మం పొడిబారకుండా చేస్తాయి, చర్మాన్ని ఎల్లవేళలా హైడ్రేట్‌గా ఉంచుతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ షీట్ మాస్క్‌లు చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మానికి తేమనందించి, మృదువుగా మారుస్తాయి.

ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారు చేసేయండి..!గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను




## ఈ పాలు రోజూ తాగితే..






ఈ పాలు రోజూ తాగితే.. బరువు తగ్గడమే కాదు ఎముకలు బలంగా ఉంటాయ్..! ఈ మధ్యకాలంలో మొక్కల ఆధారిత ఆహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, జంతు ప్రేమికులు.. ఆవు, గేదె పాలు, గుడ్లు వంటి జంతు ఉత్పత్తులకు దూరంగా ఉంటున్నారు. ఆవు, గేదె పాలకు బదులుగా.. సోయా పాలు, బాదం మిల్క్, కొబ్బరి పాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువమంది బాదం పాలను ఇష్టపడుతుంటారు. బాదం పోషకాల స్టోర్ హౌస్. దీనిలో కేరలరీలు తక్కువగా ఉంటాయి, లాక్టోస్ ఫ్రీ. బాదం పాలు రోజూ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

కాల్షియం రిచ్.. బాదం పాలలో కాల్షియం మెండుగా ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 37% వరకు అందిస్తుంది. ఇది సాధారణ పాల కంటే కూడా ఎక్కువ. బాదంలో విటమిన్ డి కూడా సమృద్ధిగా ఉంటుంది. విటమిన డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. విటమిన్ డి, కాల్షియం ఎమకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. మెగ్నీయం మెండుగా.. బాదం పాలలో మెగ్నీషియం కూడా అధికంగా ఉంటుంది. . మెగ్నీషియం కండరాల పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణ, హైపర్‌టెన్షన్ కంట్రోల్ చేయడానికి, ఎముక, ప్రొటీన్, ఏర్పడటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదం పాలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనిలో ఆరోగ్యకరమైన, అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బాదం పాలు కాఫీ మరియు టీలకు కూడా గొప్ప ప్రత్యామ్నాయం. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. బాదం పాలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అంతగా పెంచదు. ఈ పాలలో కార్బోహైడ్రేట్లు ఉండవు, ఇది రక్తంలో చక్కెర, ఎనర్జీ స్పైక్‌లకు తగ్గిస్తుంది. బాదంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్, పీసీఓఎస్‌తో బాధపడేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు అంటున్నారు.యాంటీఆక్సిడెంట్ రిచ్.. బాదం పాలలో విటమిన్ ఇ మెండుగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది. ఇది శరీర కణాలు ఫ్రీ రాడికల్స్ కారణంగా దెబ్బతినకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ మెరుగుపరుస్తుంది.

## పరగడపున వెల్లుల్లి తింటే



బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి. అందులో ఒకటి వెల్లుల్లి తినడం. బరువు తగ్గడమనేది చాలా ముఖ్యం. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడం కూడా కష్టమైన పని. ఎంతో కష్టపడితేనే బెల్లీని తగ్గించుకోవచ్చు. ప్రతి ఒక్కరికి బరువు తగ్గించే జర్నీలో ఫుడ్, వర్కౌట్ కీ రోల్ పోషిస్తాయి. 70 శాతం ఆహారంతో, 30 శాతం వర్కౌట్‌ని బరువు తగ్గించుకోవచ్చు. అలాంటి బరువు తగ్గించే పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి.వెల్లుల్లితో బెనిఫిట్స్.. వెల్లుల్లి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో సజావుగా రక్త సరఫరా చేస్తుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. రక్తనాళాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే అధిక బరువు తగ్గుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోతే.. ఈ టిప్ ఫాలో అవ్వండి. దీని కోసం పరగడపున వెల్లుల్లి తీసుకోవాలి. దీని వల్ల బాడీ ఫ్యాట్ తగ్గుతుంది. మీ శక్తి స్థాయిని పెంచి అదనపు కేలరీలని తగ్గిస్తుంది.

జీవక్రియ.. వెల్లుల్లిలోని పోషకాలు జీవక్రియని పెంచుతాయి. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. వెల్లుల్లిని ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అతిగా తినకుండా చూస్తుంది. ఈ రెండు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలా వెల్లుల్లి తినడం వల్ల అతిగా తినే అలవాటు కూడా దూరమవుతుంది.



## వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్..






వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మంది స్పైసీ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. కానీ, నిజానికి ఇది మంచిదేనా పూర్తి వివరాలు తెలుసుకోండి.

వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తింటున్నారా.. ఈ సమస్యలు తప్పవు..

స్పైసీ ఫుడ్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని చెబుతారు. మన ఇండియా ఫుడ్‌లో ఉప్పు, పులుపు, కారం ఉండాలనుకుంటాం. ముఖ్యంగా ఘాటైన మసాలా దినుసుల సువాసన వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. నాలుకని ఆహ్లాదపరుస్తుంది. ఇండియాలో చాలా మంది మసాలా, కారాన్ని ఎక్కువగా తింటారు. ఇవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీని వల్ల నష్టాలు ఏంటో తెలుసుకోండి.

గుండెకి.. గుండె సమస్యలు ఇటీవల కాలంలో చాలా ఎక్కువయ్యాయి. గుండె సమస్యల్ని తగ్గించడానికి మన లైఫ్‌స్టైల్ కీ రోల్ పోషిస్తుంది. హైబీపి, హై కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. ఇలాంటి కారణాలు ప్రమాదకరమైన గుండెపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పగా ఉండే ఆహారాలు రక్తపోటుపై ఎఫెక్టివ్ ప్రభావాలను చూపుతాయని అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, మరిన్ని అధ్యయనాలు అవసరం. అలాగే స్పైసీ ఫుడ్స్ కొలెస్ట్రాల్‌కి మంచివని చెబుతారు.

జీవక్రియ.. మీరు తీసుకునే ఆహారాలు జీవక్రియని ఎఫెక్ట్ చేస్తాయి. మీరు తీసుకునే ఫుడ్స్, డ్రింక్స్ శక్తిగా మారుతుంది. మీ మెటబాలిజం ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ శక్తి ఉంటుంది. మసాలా ఫుడ్స్ జీవక్రియని పెంచుతాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, ఇది రోజంతా కేలరీలను తినడాన్ని తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యం.. అయితే, ఉప్పు, స్పైసీ ఫుడ్స్ గట్ హెల్త్‌కి మంచివని చెబుతారు. నిజానికీ, కాలేయంలో చాలా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఉంటాయి. సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని, జీర్ణక్రియని బ్యాలెన్స్ చేయొచ్చు. స్పైసీ ఫుడ్స్ గట్‌లోని చెడు బ్యాక్టీరియా తగ్గించి మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి. నొప్పి నివారిణి.. అవును, స్పైసీ ఫుడ్స్ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. అధ్యయనాల ప్రకారం, స్పైసీ ఫుడ్స్ ఆస్టియో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్నవారిలో నొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం ఇష్టమే అయినప్పటికీ, దీని వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి ఉన్న వారు స్పైసీ ఫుడ్స్ తింటే సమస్యలొస్తాయి. దీని వల్ల గుండెల్లో మంట, అతిసారం, వికారం, కడుపునొప్పి సహా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

ఉత్తేజిత దినపత్రిక

# అధిక వడ్డీ ఆశతో డబ్బులేస్తున్నారా?




బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయని మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అయితే, ఎఫ్‌డీల్లోనూ కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. అసలు ఫిక్స్‌డ్ డిపాజిట్ వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి, ఎందుకు బ్యాంకులో డబ్బులు దాచుకోకూడదు అనేందుకు 5 రకాల కారణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అధిక వడ్డీ ఆశతో బ్యాంకులో డబ్బులేస్తున్నారా? కష్టపడి సంపాదించిన డబ్బులను ఎలాంటి రిస్క్ లేకుండా అధిక వడ్డీ అందించే పెట్టుబడి మార్గంలో పెట్టి రాబడి అందుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. అలాంటి వారు ముందుగా ఆలోచించేంది బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలే. ఇటీవలి కాలంలో బ్యాంకులు సైతం గరిష్ఠ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కొన్ని స్పెషల్ స్కీమ్స్ ద్వారా అదనపు వడ్డీని అందిస్తున్నామని చెబుతున్నాయి. దీంతో ఆయా పథకాల్లో తమ డబ్బులను డిపాజిట్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో 7 శాతానిపైగా వడ్డీ రేట్లు ఉన్నాయి. మంచి రాబడి కోరుకునే వారు ఇప్పుడు డిపాజిట్ చేయడానికి మంచి సమయంగా చెప్పవచ్చు. కొన్ని చిన్న బ్యాంకుల్లో ఏకంగా 9 శాతం మేర వడ్డీ రేట్లు ఉన్నాయి. అయితే, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వాటిలో ఉండే ప్రతికూలతలు సైతం తెలుసుకోవాలి. చాలా మందికి పోస్ట్ ట్యాక్స్ రిటర్న్లు అనేవి 5 శాతం వడ్డీతో అందుతాయి. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్ అమౌంట్ పై వచ్చే వడ్డీ పైనా ట్యాక్స్ పడుతుంది. రాబడి తగ్గిపోతుంది పన్నుల కారణంగా మీ చేతికి అందే సంపద మొత్తం చాలా తగ్గిపోతుందని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణ ప్రకారం చూసుకుంటే దీర్ఘకాలంలో మీ రాబడిలో భారీగా కోత పడుతుంది.

ఉదాహరణకు పైన పేర్కొన్నట్లు 5 శాతం రిటర్న్లు అనేవి యావరేజ్ కన్స్యూమర్ ఇన్‌ఫ్లేషన్ రేటుతో పోల్చినట్లయితే చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఇది దీర్ఘకాలంలో మీ సంపదను మరింత తగ్గిస్తుంది. ట్యాక్స్ సేవింగ్స్‌కు సరైనది కాదు ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80సీ కింద ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా మంది 5 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతుంటారు. సెక్షన్ 80 సీ ద్వారా ట్యాక్స్ డిడక్షన్ లిమిట్ రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చే రాబడి ట్యాక్స్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ట్యాక్స్ సేవింగ్స్ కోసం ఎఫ్‌డీ చేయడం అంత ప్రభావవంతమైన ఎంపిక కాదని చెప్పవచ్చు. ముఖ్యంగా శాలరీ అందుకునే వారు, ఇతర వేతన జీవులు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు కాకుండా పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి ఇతర ట్యాక్స్ ఫ్రీ రిటర్న్లు ఇచ్చే పథకాలను ఎంచుకోవడం ఉత్తమం. రూ.5 లక్షల వరకే బీమా కవరేజీ మీరు బ్యాంకులో ఎంత మొత్తంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినా మీకు రూ.5 లక్షల వరకే ఇన్సూరెన్స్ భద్రత ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ ఆధ్వర్యంలోని డీఐసీజీసీ ఇన్సూరెన్స్ అనేది రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తుంది. అయితే, పోస్టాఫీసు స్కీమ్ పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, కేవీపీ వంటివి గ్యారంటీ రిటర్న్లు ఇస్తాయి. వాటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేసి మంచి రాబడి కోరుకునే వారికి ఎఫ్‌డీ సరైన మార్గం కాదనే చెప్పాలి. బ్యాంక్ ఎఫ్‌డీతో పోలిస్తే పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ అనేవి ట్యాక్స్ ఫ్రీ రిటర్న్లు అందిస్తాయి. అలాగే పలు మ్యూచువల్ ఫండ్స్ సైతం దీర్ఘకాలంలో ఎక్కువ రాబడిని ఇస్తాయి. అయితే, మూచ్యువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారు నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి అప్‌డేట్ చేయాల్సిందేనా?



మీరు ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలకుపైగా అయిందా? అప్పటి నుంచి దాంట్లో ఏం అప్‌డేట్ చేయలేదా? మరి 10 సంవత్సరాల వరకు అప్‌డేట్ చేయకుంటే ఇప్పుడు చేయాలని పలు కథనాలు వస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇలాంటి వారు కచ్చితంగా ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాల్సిందేనా? దీనిపై యూఐడీఏఐ ఏం చెబుతోంది చూద్దాం.

ఆధార్ కార్డు.. భారత పౌరులందరికీ ఇది తప్పనిసరి. ఇది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంటు అన్న సంగతి తెలిసిందే. ఆధార్ కార్డులో అన్ని వివరాలు సరిగా ఉండాలి. పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, అడ్రస్ ఇలా అన్నీ సరిగా ఉన్నప్పుడే ప్రయోజనాలు దక్కుతాయి. ఇప్పుడు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా ఆధార్‌తో ముడిపడి ఉంటున్నాయి. ఆ ఆధార్‌లో అడ్రస్ సరిగా లేనప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటివి కూడా పొందలేరు. అయితే మరి ఆధార్ కార్డులో ఏదైనా డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకు ఉచితం అన్న సంగతి తెలిసిందే. ఏమైనా మార్పులుంటే ఈ లోపే చేసుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని భారత పౌరులకు సూచిస్తోంది. ఇంకా పదేళ్ల కిందట ఆధార్ కార్డు పొందిన వారు, అప్పటి నుంచి ఒక్కసారి కూడా అప్‌డేట్ చేయకుంటే చేసుకోవాలని సూచన చేస్తోంది. అయితే ఇది తప్పనిసరి మాత్రం ఏం కాదని స్పష్టం చేసింది. కానీ.. అప్‌డేట్ చేసుకుంటే మంచిదని ప్రోత్సహిస్తూ వస్తోంది.

ఆధార్ కార్డు తీసుకొని చాలా ఏళ్లయిందను కుందాం. మీరు ఈ మధ్యలో ఊరు మారినా, ప్రాంతం మారినా, సిటీకి వెళ్లినా.. అడ్రస్ మారుతుంది. అప్పుడు ఆధార్ కార్డులో కూడా అడ్రస్ మార్చుకోవడం ఉత్తమం. అడ్రస్ సరిగా లేకుంటే పాన్ కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ సహా బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివి కూడా పొందలేరు.

ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డుకు సంబంధించి ఇంకా ఆధార్ కార్డుకు సంబంధించి ఏదైనా అనుమానం/సందేహాలు ఉంటే 1947 నంబర్‌కు కాల్ చేయొచ్చు. ఇది టోల్ ఫ్రీ నంబర్. దాదాపు అన్ని భాషల్లో కస్టమర్ సర్వీస్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారు. ఆధార్ కార్డులో అడ్రస్ అప్‌డేట్ చేసుకునేందుకు గుర్తింపు, అడ్రస్ కోసం.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లేదా ఏదైనా ఐడెంటిటీ కార్డు ఉంటే సరిపోతుంది. కేవలం ఐడెంటిటీ కోసమైతే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, 10 మెమో ఉండాలి. కేవలం అడ్రస్ అప్‌డేట్ కోసం ఎలక్ట్రిసిటీ/వాటర్/గ్యాస్ బిల్ (గత 3 నెలలవి), బ్యాంక్/పోస్టాఫీస్ పాస్‌బుక్, రెంట్/లీజ్/లైసెన్స్ అగ్రిమెంట్ ఏదైనా సరిపోతుంది. అయితే ఆన్‌లైన్ నుంచి అడ్రస్, డాక్యుమెంట్లు మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు. ఇతర సేవల కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్ అప్‌డేషన్ కోసం ఏ డాక్యుమెంట్లు కూడా అవసరం లేదు.

# బంపర్ బొనాంజా.. డిపాజిట్ వడ్డీ రేట్లు భారీగా పెంచిన దిగ్గజ బ్యాంక్..

ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకు అదిరిపోయే శుభవార్త ప్రకటించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఇవాళ్టి నుంచే (డిసెంబర్ 11) అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఈ బ్యాంకు శుభవార్త చెప్పడం విశేషం.

దిగ్గజ బ్యాంకు.. కోటక్ మహీంద్రా బ్యాంకు కీలక ప్రకటన చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచేసింది. ఎంపిక చేసిన టెన్యూర్లపై ఇది వర్తిస్తుంది. రూ. 2 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. 2023, డిసెంబర్ 11 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. కోటక్ మహీంద్రా బ్యాంకు ఇప్పుడు జనరల్ సిటిజెన్లకు 2.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం,




సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.మరోవైపు సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ వస్తోంది. బ్యాంక్ తాజాగా 3 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచేసింది. దీంతో ఇది గతంలో 6.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి చేరింది. ఇక నాలుగేళ్ల టెన్యూర్ నుంచి ఐదేళ్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచింది. దీంతో ఇది గతంలో 6.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి పెరిగింది. ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయనేది చూద్దాం. 7-14 రోజుల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 2.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం వడ్డీ వస్తుంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.

రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేట్లు..

కోటక్ మహీంద్రా బ్యాంక్ రికరింగ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు అయితే 6.50 శాతం నుంచి 7.70 శాతం వరకు ఇస్తోంది. ఇక ఇది 6 నెలల నుంచి 10 ఏళ్ల టెన్యూర్‌పై వర్తిస్తుంది. 15, 18, 21 వరుసగా సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.20 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.70 శాతం వడ్డీ వస్తుంది.

# గుట్టలకొద్దీ నోట్ల కట్టలతో చిక్కిన ఎంపీ..



కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ్య సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహు ఫ్యామిలీ నిర్వహించే ఒడిశాకు చెందిన బౌద్ధ డిస్టిలరీ కంపెనీలో ఐటీ అధికారులు గతవారం మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ కార్యాలయం ఆఫీసుల్లో కోట్లాది రూపాయల నగదు బయటపడింది. బీరుల్లోని బ్యాగుల్లో ఉన్న డబ్బును లెక్కించడానికి రోజుకు 50 మంది అధికారులు శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకూ లెక్కించిన నగదును రూ.350 కోట్లుగా ఐటీ అధికారులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు కుటుంబం నిర్వహిస్తున్న డిస్టిలరీ కంపెనీలో ఆదాయపు పన్ను అధికారులు గత గురువారం నిర్వహించిన సోదాల్లో నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా బయటపడిన విషయం తెలిసిందే. గడచిన ఐదురోజులుగా 50 మంది బ్యాంకు అధికారులు 40 నగదు లెక్కింపు యంత్రాలతో ఆ నోట్ల కట్టలను లెక్కించారు. ఇప్పటివరకు రూ.353 కోట్ల లెక్క తేలిందని మీడియా కథనాలు వెల్లడించారు. అయితే, దేశంలో ఐటీ సోదాల్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కాగా, గతంలో నల్లధనంపై ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది ఆగస్టు 12న ధీరజ్ అవినీతికి వ్యతిరేకంగా ట్వీట్ చేస్తూ.. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత కూడా దేశంలో నల్లధనం, అవినీతిని చూస్తుంటే నా హృదయం ద్రవించుకుపోతోంది.. అంత పెద్ద మొత్తంలో నల్లధనం ఒకరి దగ్గర ఎలా పోగుపడుతుందో నాకర్థం కావడం లేదు. ఈ దేశంలో అవినీతిని పారదోలేది కాంగ్రెస్ మాత్రమే' అని పేర్కొన్నారు. ఆ పోస్ట్‌ను ప్రస్తుతం బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ రీట్వీట్ చేశారు. 'ధీరజ్ ప్రసాద్ సాహుకు మంచి హాస్య చతురత ఉంది' అని ఎద్దేవా చేశారు. ఒడిశాకు చెందిన బౌద్ధ డిస్టిలరీ కంపెనీ ఝార?ండ్, బెంగాల్‌లోనూ వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఐటీ దాడుల్లో వందల కోట్ల నగదు బయటపడటంతో కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో పార్లమెంట్ వెలుపల బీజేపీ ఎంపీలు నిరసన చేపట్టారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వివరణ ఇవ్వాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, అవినీతి ఒకే నాణానికి ఉన్న బొమ్మ, బొరుసు లాంటివి. ధీరజ్ సాహు కంపెనీల్లో దొరికిన ఈ నల్లధనం ఎవరిది..? దీనిపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వాలి' అని నిలదీశారు. భారీ మొత్తంలో నగదు బయటపడటంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష ఇండియా కూటమిపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక ఎంపీ ఇంటి నుంచి ఈ స్థాయిలో నగదు స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటిసారని వ్యాఖ్యానించారు. అవినీతి అనేది కాంగ్రెస్ స్వభావం కాబట్టి ఆ పార్టీ నిశ్శబ్దంగా ఉందంటే సరేగానీ.. జేడీయూ, ఆర్జేడీ, డీఎంకే, ఎస్పీ ఎందుకు మౌనం వహిస్తున్నాయని ఆయన నిలదీశారు. కాగా, బయటపడిన నోట్ల కట్టల లెక్కింపు దాదాపుగా పూర్తికావొ చ్చిందని ఐటీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది.వ్యాపారాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, నగదు, దాని మూలాన్ని ఎంపీ వివరించాలని కోరింది.

# ఎప్పటివరకు అంటే?

జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ కీలక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు.. ఆ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించి.. ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది.

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడంతో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఉన్న అడ్డంకులు తొలిగిపోయాయి. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశాలపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తీర్పు సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించడం.. ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడంపైనా కీలక వ్యాఖ్యలు చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించి కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించింది. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన కేసులో తీర్పును చదివిన సీజేఐ డీవై చంద్రచూడ్.. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడంతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలని పేర్కొన్నారు. అయితే జమ్మూ కాశ్మీర్ ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సుప్రీంకోర్టు తీర్పు, ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు జారీ చేయడంతో త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సులువు అయింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏ లను రద్దు చేస్తున్నట్లు 2019 ఆగస్టు 5 వ తేదీన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలోనే త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హెూదాను కల్పిస్తామని వెల్లడించారు. అక్కడ ఎన్నికల నిర్వహించిన తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అయితే ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించిన ఆ రాష్ట్రంలోని పలు పార్టీలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ క్రమంలోనే తాజాగా సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది.

# అసలు ఆర్టికల్ 370 ఏంటి.. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు.. ఎందుకు రద్దు చేశారు?

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశంపై తాజాగా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అది రాజ్యాంగ బద్ధమే అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఏంటి. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దాన్ని ఎందుకు తొలగించారు. ఆర్టికల్ 370 అమలులో ఉన్నపుడు జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. ఆర్టికల్ 370 రద్దు చేయకముందు దేశంలోని మిగితా రాష్ట్రాల కంటే జమ్మూ కాశ్మీర్‌కు కొన్ని ప్రత్యేకతలు ఉండేవి. అయితే భారత్‌లో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉండాలనే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2019 లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారణ జరిపిన కోర్టు.. తాజాగా ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ బద్ధమేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది.

2019 ఆగస్టు 5న, భారత హెూం మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా రెండు ప్రాంతాలుగా విభజించారు. అయితే, జమ్మూకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370, 35ఏ లను రద్దు చేసిన తర్వాత ప్రజలు, రాజకీయ వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. ఈ రద్దును సమర్థించేవాళ్లు ఉన్నారూ.. వ్యతిరేకించే వాళ్లూ కూడా ఉన్నారు. ఇదే విషయం గురించి పలు రాజకీయ పార్టీలు, పలువురు ప్రజలు ఆర్టికల్ 370 రద్దును ఎత్తిచూపుతూ.. అనేక అంశాలు, ప్రశ్నలను లేవనెత్తుతూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఎమిటి? దానిని ఎందుకు తీసుకువచ్చారు? జమ్మూకాశ్మీర్, ఆర్టికల్ 370కి ఉన్న సంబంధమేంటి? రద్దు తర్వాత ఇంకా రచ్చ ఎందుకు కొనసాగుతోంది? అనే ఈ తరహా ప్రశ్నలు మీకు వచ్చే వుంటాయి.

ఆర్టికల్ 370 ని ఎప్పుడు ప్రవేశపెట్టారు

బ్రిటీష్ పాలన నుంచి 1947 లో భారత్ విముక్తి పొందిన తర్వాత దేశంలో చాలా చిన్న చిన్న రాజ్యాలు ఉండేవి. ఈ క్రమంలోనే వాటన్నింటినీ భారత యూనియన్‌లో కలిపేందుకు అప్పటి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే జమ్మూ కాశ్మీర్‌ను కూడా భారత్ యూనియన్‌లో కలపడానికి ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్‌ను పాలిస్తున్న రాజులు మహారాజా హరి సింగ్.. కొన్ని షరతులు విధించారు. ఇందులో భాగంగానే 3 అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్‌పై సంతకం చేశారు. అందులో మొదటిది విదేశీ వ్యవహారాలు రెండోది రక్షణ.. మూడోది కమ్యూనికేషన్స్. ఈ క్రమంలోనే 1948 మార్చిలో జమ్మూ కాశ్మీర్‌లో మహారాజా హరి సింగ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని నియమించారు. ఆ సమయంల షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత జూలై 1949 లో షేక్ అబ్దుల్లా తోపాటు మరో ముగ్గురు భారత రాజ్యాంగ సభలో చేరి జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హెూదాపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే విధంగా పలు అంశాలతో షేక్ అబ్దుల్లా రూపొందించిన ఆర్టికల్ 370 ని ఆమోదించారు. ఆర్టికల్ 370 ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఫైనాన్స్ అండ్ కమ్యూనికేషన్ల విషయంలో మినహా జమ్మూ కాశ్మీర్‌లో దేశంలో అమలయ్యే చట్టాలను వర్తింపజేయడానికి పార్లమెంటుకు తప్పనిసరిగా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ఆమోదం అవసరం అవుతుంది. అంటే భారత పార్లమెంటు ఆమోదించిన ఏ చట్టమైనా జమ్మూ కాశ్మీర్‌లో అమలు చేయాలన్నా స్థానిక ప్రభుత్వం నుంచి ఆమోదం అవసరం ఉంటుంది. వీటితోపాటు జమ్మూ కాశ్మీర్ ప్రజలకు కొన్ని రక్షణలు కల్పించారు. భారత రాజ్యాంగంతో పాటు జమ్మూ కాశ్మీర్‌కు మరో ప్రత్యేక రాజ్యాంగం కూడా ఉంటుంది. జమ్మూ కాశ్మీర్ పౌరుల పౌరసత్వం, ఆస్తి యాజమాన్యం, ప్రాథమిక హక్కుల చట్టం మిగిలిన భారత పౌరులతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. ఈ ఆర్టికల్ 370 ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినవారు జమ్మూ కాశ్మీర్‌లో ఆస్తిని కొనుగోలు చేయలేరు. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం కూడా కేంద్రానికి ఉండదు.

ఆర్టికల్ 370తో వివాదాలు ఎందుకు?

భారత్ పాక్ విడిపోయిన తర్వాత కూడా జమ్మూ కాశ్మీర్‌ను సొంతం చేసుకోవాలని పాకిస్థాన్ అనేక ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. ఆర్టికల్ 370 అంగీకారం తర్వాత కొన్ని షరతులతో జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విలీనం అయింది. ఆ తర్వాత నుంచి భారత్-పాక్‌ల మధ్య ఘర్షణ మరింత పెరిగింది. అయితే భారత్‌లో జమ్మూ కాశ్మీర్ అంతర్భాగం అయినా.. భారత చట్టాలు అక్కడ అమలు కాకపోవడంతో చాలా మంది దీన్ని వ్యతిరేకిస్తూ ఉన్నారు. దేశంలో ఉండే ప్రజలందరికీ ఒకే రకమైన హక్కులు, అధికారాలు ఉండాలనే వాదనలు తీవ్రంగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 సహా ఇతర చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 అడ్డుగా ఉందని మరికొందరు వాదిస్తున్నారు.

ఆర్టికల్ 370 రద్దు.. దాని తర్వాతి పరిణామాలు ఏమిటి?

2018 సార్వత్రిక ఎన్నికలకు ముందు తాము మళ్లీ అధికారంలోకి వస్తే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తామని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటూ 2019 ఆగస్టు 5 వ తేదీన ఆర్టికల్ 370 ని రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, పార్టీల నుంచి మాత్రమే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలు, రాజకీయ నాయకులు, మేధావుల నుంచి తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఆర్టికల్ 370 ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కొంతమంది స్వాగతించగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఎంతో మంది న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ అన్ని పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీంకోర్టులో మొత్తం 23 పిటిషన్లు దాఖలు కాగా.. వాటన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపి తాజాగా తీర్పును వెలువరించింది.

ఉత్తేజిత దినపత్రిక



# రూ.5 లక్షలకు రూ.10 లక్షలు.. వడ్డీ, టెన్యూర్




కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పోస్టాఫీసు ద్వారా అందిస్తోన్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ఒకటి. ఇందులో మీ పెట్టుబడి 10 ఏళ్లలోపే రెండింతలు అవుతుంది. అంటే రూ.5 లక్షలు పెట్టిన వారికి రూ.10 లక్షలు వస్తాయి. వడ్డీ రేటు, టెన్యూర్ వంటి పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి. సామాన్య ప్రజలు సైతం పొదుపు చేసే విధంగా పోస్టాఫీసు వివిధ రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలను అందిస్తోంది. వీటికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎలాంటి రిస్క్ అనేది ఉండదు. ఇందులో ఇన్వెస్ట్ చేయడం ద్వారా నష్టపోయే అవకాశం ఉండది. మంచి ఆదరణ పొందుతున్న స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) ఒకటి. ప్రస్తుతం ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసినట్లయితే మీ డబ్బులు 10 ఏళ్లు నిండక ముందే రెండింతలు అయ్యేందుకు అవకాశం ఉంది. మీరు పెట్టిన డబ్బులను రెట్టింపు చేసేందుకు కిసాన్ వికాస్ పత్ర పథకానికి 115 నెలలు లేదా 9 ఏళ్ల సమయం మాత్రమే పడుతుంది. కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ 2023.... కేంద్ర ప్రభుత్వం అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర ఒకటి. ఇది భారతీయ పోస్టాఫీసు అందిస్తున్న రిస్క్ ఫ్రీ పెట్టుబడి మార్గంగా చెప్పవచ్చు. దేశంలోని చాలా మంది ప్రజలు ఇందులో పెట్టుబడి పెడుతున్నారు. దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టాలని భావించే వారికి ఇంది మంచి స్కీమ్‌గా చెప్పవచ్చు. ఇందులో ప్రస్తుతం 7.5 శాతం మేర వడ్డీ ఇస్తోంది కేంద్రం. అయితే, మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర ఖాతాను ఒక వ్యక్తి లేదా గరిష్ఠంగా ముగ్గురు కలిసి జాయింట్ ఖాతా తీసుకోవచ్చు. మైనర్ల తరపున గార్డియన్ తెరవొచ్చు. ఈ ఖాతాను ముందస్తుగానూ క్లోజ్ చేయొచ్చు. అయితే, కేవీపీకి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కిందకు వర్తించదు. కిసాన్ వికాస్ పత్రా పెట్టుబడులు ట్యాక్స్ పరిధిలోకి వస్తాయని గుర్తుంచుకోవాలి.

మీ డబ్బులు ఎప్పటికి డబులు అవుతాయి? కిసాన్ వికాస్ పత్ర అనేది ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం కల్పించే పథకం. ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మీ డబ్బులను రెట్టింపు చేసేందుకు 9 ఏళ్ల 7 నెలల సమయం తీసుకుంటుంది. ఉదాహరణకు మీరు రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేస్తే ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7.5 శాతంతో చూసుకుంటే 9 ఏళ్ల 7 నెలలకు రూ.1 లక్ష అవుతాయి. అలాగే రూ. 5 లక్షలు ఇన్వెస్ట్ చేసినట్లయితే రూ.10 లక్షలు చేతికి వస్తాయి. 10 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత తీసుకుంటే మీకు వడ్డీ రూపంలోనే రూ.5.50 వేల వరకు వస్తాయి. అంటే మొత్తంగా రూ.10.50 లక్షలు చేతికి వస్తాయి.

# 77 శాతం ప్రీమియంతో లిస్టింగ్..




డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ అదరగొట్టింది. ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కు వచ్చింది. దీంతో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు భారీ లాభాలు వచ్చాయి. గ్రే మార్కెట్ ప్రీమియం అంచనా కంటే ఎక్కువ ధరతో లిస్ట్ కావడం గమనార్హం. లిస్టింగ్ తోనే ఒక్కో షేరుకు రూ.610 లాభం ఇచ్చింది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ బంపర్ రిటర్న్స్ ఇచ్చింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయిన డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 790 (అప్పర్ లిమిట్) తో పోల్చితే ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 1,400 వద్ద లిస్ట్ అయింది. అంటే ఈ ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లు ఒక్క షేరుకు తొలి రోజే రూ. 610 చొప్పున లాభం పొందారు. ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు, అలాగే సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ ఉపయోగించనుంది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 13 వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 15 వ తేదీతో ముగిసింది. ఈ క్రమంలో డామ్స్ ఐపీఓకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఏకంగా 93 రెట్లు మేర ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన భాగం 69 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ అయింది. ఎన్ఐఐలు 66 రెట్లు, క్యూఐబీ విభాగం 116 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ స్థిరమైన రెవెన్యూ, లాభాల వృద్ధితో ఆర్థికపరంగా ఆకర్షణీయమైన ట్రాక్ రికార్డును కలిగి ఉంది. ఈ క్రమంలో ఈ ఐపీఓకు మంచి స్పందన లభించింది. షేర్లను దక్కించుకునేందుకు ఇన్వెస్టర్లు బిడ్లు దాఖలు చేశారు. డామ్స్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర అంచనా ముందు నుంచే ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తుంది. తక్షణం పొందే లాభాల కంటే భవిష్యత్తులో లాభాలు ఇంకా ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ వెల్త్ హెడ్ శివాని న్యాతి తెలిపారు. అందుకే దీర్ఘకాలిక లాభాల కోసం చూసేవారు ఈ షేర్లను హోల్డ్ చేయాలని సూచించారు. అయితే స్వల్పకాలికి లభాలు పొందాలనుకుంటున్నవారు షేర్లను తక్షణమే విక్రయించుకోవచ్చని తెలిపారు. డామ్స్ ఇండస్ట్రీస్ దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయంగా 40 పైగా దేశాల్లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ డామ్స్ కింద అనేక రకాల స్టేషనరీ,ఆర్ట్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2023 ఆర్థిక ఏడాదిలో కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 41 శాతం తగ్గి రూ. 403 కోట్లకు క్షీణించింది. ఏడాది క్రితం లాభంతో పోలిస్తే రూ. 6 కోట్ల నష్టాన్ని చవిచూసింది. జేఎం ఫైనాన్షియల్, బీఎన్ పీ పరిబాస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బ్యాంకర్లుగా వ్యవహరించాయి. ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ ఇండియా షెల్టర్ ఫైనాన్స్ షేర్లు ఇష్యూ ధర రూ.493 తో పోలిస్తే బీఎస్ఈలో 24.27 శాతం లాభంతో రూ.612.70 వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 26.77 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 6,236.26 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు 30 షేర్లపై కనీసం రూ.14,790 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వారు లిస్టింగ్ లో ఒక్కో లాట్ పై రూ.3,591 లాభాన్ని పొందారు.

# లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేశారా?

బ్యాంకులో లాకర్ తీసుకున్నారా? అయితే మీకో అలర్ట్. లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసేందుకు డిసెంబర్ 31 వరకే అవకాశం ఉంది. గడువు ముగిసేలోపు రెన్యువల్ అగ్రిమెంట్ పై సంతకం చేయాలి. లేదంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దేశంలోని దాదాపు అన్ని బ్యాంకులు లాకర్ సర్వీసులను ఆఫర్ చేస్తున్నాయి. కస్టమర్లు తమ విలువైన వస్తువులను ఇందులో దాచుకోవచ్చు. వాటికి బ్యాంకులు భద్రత కల్పించినందుకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకోసం కస్టమర్, బ్యాంక్ మధ్య అగ్రిమెంట్ ఉంటుంది. ఇలా బ్యాంకు లాకర్ తీసుకున్న కస్టమర్లు తమ లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్లను రెన్యువల్ చేసుకోవడానికి గడువు 2023 డిసెంబర్ 31 తో ముగుస్తుంది. 2022 డిసెంబర్ 31కు ముందు బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్ సమర్పించిన అకౌంట్ హోల్డర్స్.. రివైజ్డ్ అగ్రిమెంట్‌పై సంతకం చేసి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లో అందజేయాలి. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. డిసెంబర్ 31 గడువు లోపు అగ్రిమెంట్ రెన్యువల్ చేయకపోతే లాకర్‌కు యాక్సెస్ నిరాకరించవచ్చు. అదనపు ఛార్జీలు భరించాల్సి రావచ్చు. కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపరచడానికి, రెన్యువల్ ప్రాసెస్ క్రమబద్ధీకరించడానికి ఆర్‌బీఐ



రివైజ్డ్ లాకర్ అగ్రిమెంట్ చేయాలని బ్యాంకులకు సూచించింది. బ్యాంకులు అగ్రిమెంట్ ఎగ్జిక్యూషన్ కోసం స్టాంప్ పేపర్లను సరఫరా చేయవచ్చు లేదా బ్రాంచ్‌ల్లో వాటిని అందుబాటులో ఉంచడానికి విక్రేతలతో ఒప్పందం చేసుకోవచ్చు. దీనివల్ల కస్టమర్లు స్టాంప్ పేపర్ల కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. మరో వైపు.. అగ్రిమెంట్స్‌పై సంతకం చేయడానికి బ్యాంకులు ఇ-స్టాంప్ ఫెసిలిటీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఇంటిగ్రేట్ చేసే అవకాశం ఉంది. కస్టమర్‌లు ఏ ప్రదేశం నుంచి అయినా డిజిటల్‌గా సైన్ చేసి అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయవచ్చు. రెండు పార్టీలు సంతకం చేసిన రెన్యూవ్డ్ అగ్రిమెంట్ నకిలీ కాపీని లాకర్ హోల్డర్‌కు అందజేస్తారు. ఒరిజినల్ బ్యాంక్ వద్ద ఉంటుంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్‌ల సేఫ్టీ, సెక్యూరిటీ నిర్ధారించే బాధ్యతను బ్యాంకులపై ఉంచింది ఆర్‌బీఐ. ప్రకృతి వైపరీత్యాలు, ఊహించని సంఘటనల సహా సేఫ్ డిపాజిట్ వాల్ట్ శ్రేయస్సుకు భంగం కలిగించే సంఘటనలను నిరోధించడానికి బ్యాంకులు తగిన చర్యలు తీసుకోవాలి. లాకర్‌లోని వస్తువులకు బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగిందని తేలితే, కస్టమర్‌కు కచ్చితంగా పరిహారం చెల్లించాలి. లాకర్ల భద్రతను నిర్ధారించడం బ్యాంకుల బాధ్యత. లాకర్ అగ్రిమెంట్‌లో లాకర్ యాక్సెస్, పరిమితుల విధానాలు ఉంటాయి. ఊహించని సంఘట నలు ఎదురైనప్పుడు బ్యాంక్ బాధ్యతను వివరిస్తాయి. లాకర్ నిర్వహణ , ఇష్యూ రిపోర్టింగ్‌కి సంబంధించి కస్టమర్ బాధ్యత లను తెలియజేస్తాయి. అధిక రక్షణను కోరుకునే కస్టమర్‌లు బ్యాంక్ అందించిన బేసిక్ లయబిలిటీ కవరేజీకి మించి సప్లిమెంటరీ ఇన్సూరెన్స్ ఆప్షన్‌లను అన్వేషించవచ్చు.

# రూ.1 లక్ష కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు అదరగొడుతున్నాయి. గత ఆరు నెలల్లోనే ఏకంగా 80 శాతం పెరిగాయి. దీంతో ఆ బ్యాంక్ రూ.1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ సాధించిన మూడో బ్యాంకుకో అవతరించింది. ప్రస్తుతం బ్యాంక్ షేర్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. సరికొత్త గరిష్ఠాలను తాకుతూ రికార్డులు సృష్టిస్తున్నాయి. అలాగే చాలా కంపెనీల స్టాక్‌లు కొత్త శిఖరాలను నమోదు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు సైతం రాణించాయి. భారీగా లాభపడ్డాయి. గత ఆరు నెలల కాలంలో ఈ కంపెనీ షేర్లు ఏకంగా 80 శాతం మేర పెరిగాయి. దీంతో ఈ ప్రభుత్వ బ్యాంక్ కూడా స్టాక్ మార్కెట్ లో తన పేరున రికార్డు నమోదు చేసింది. గత వారాంతం శుక్రవారం డిసెంబర్15 వ తేదీనే 1. 33 శాతం లాభపడి రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ లిస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ఘనత సాధించిన మూడో బ్యాంకుగా అవతరించింది పంజాబ్ నేషనల్ బ్యాంక్. రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ మార్క్ దాటిన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పీఎన్‌బీ కన్నా ముందు దేశీయ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఉన్నాయి. ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5. 79 లక్షల కోట్లుగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కెట్ విలువ రూ. 1. 16 లక్షల కోట్లుగా ఉంది. గత కొన్ని నెలల్లో పీఎన్‌బీ షేర్లు విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత వారం చూసుకుంటే నాలుగున్నర శాతం బలపడింది. అలాగే నెల రోజులుగా చూస్తే 17 శాతం పెరిగింది. అలాగే ఆరు నెలల కాలంలో చూస్తే పీఎన్‌బీ షేర్లు 80 శాతం పెరిగాయి. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 1 . 80 లక్షలు అయ్యేది. ఈ ఆర్థిక ఏడాది 2023-24 రెండో త్రైమాసికంలో పీఎన్‌బీ ఆశాజనక ఫలితాలను ప్రకటించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 327 శాతం పెరిగి రూ. 1, 756 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో పీఎన్బీ నికర లాభం కేవలం రూ. 411. 27 కోట్లుగా ఉంది. బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి ఏడాది క్రితం 10. 48 శాతంగా ఉండగా.. 6. 96 శాతానికి తగ్గింది.

# ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా

డొనాల్డ్ ట్రంప్‌కు షాకిస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష బరిలో ఉన్న వివేక్ రామస్వామి స్పందించారు. ఈ తీర్పును తప్పుపట్టిన వివేక్ రామస్వామి.. ట్రంప్‌కు మద్దతును ప్రకటించారు. ఒకవేళ ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్‌ను అడ్డుకుంటే తాను కూడా ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకుంటానని వెల్లడించారు. మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా డొనాల్డ్ ట్రంప్‌పై కొలరాడో సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి స్పందించారు. ఈ విషయంలో డొనాల్డ్ ట్రంప్‌కు వివేక్ రామస్వామి మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వివేక్ రామస్వామి తప్పుపట్టారు. రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు డొనాల్డ్ ట్రంప్‌కు అనుమతి ఇవ్వకపోతే తాను కూడా ఎన్నికల బరి నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ట్రంప్‌పై కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా వేదికగా వివేక్ రామస్వామి స్పందించారు. ఎన్నికల బ్యాలెట్ నుంచి ట్రంప్ పేరును తొలగించి ఆయనను అనుమతించకపోతే.. తాను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఇతర నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలా చేయని పక్షంలో ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు సమర్థించిన వారు అవుతారని తెలిపారు. ఇలాంటి తీర్పుల కారణంగా అమెరికా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివేక్ రామస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు తనపై ఇచ్చిన తీర్పుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కుట్రలో భాగమేనని ట్రంప్ మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా తనను నిలువరించేందుకు బైడెన్ చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు తనకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని ట్రంప్ తెలిపారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని.. వచ్చే ఎన్నికల్లో తమ చేతిలో ఘోరంగా ఓడిపోతామని తెలిసి కోర్టుల ద్వారా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని ట్రంప్ మండిపడ్డారు.

# అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా తీర్పు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే ఒకసారి అగ్రరాజ్య అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ట్రంప్‌కు అర్హత లేదంటూ కీలక తీర్పును ఇచ్చింది. అయితే ఈ తీర్పును అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కూడా కల్పించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి మరోసారి వైట్‌హౌస్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. 2020లో అధ్యక్ష ఎన్నికల తర్వాత అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై దాడికి సంబంధించిన కేసులో విచారణ జరిపిన కొలరాడో సుప్రీంకోర్టు.. ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటివరకు రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం పోటీ పడుతున్న వారిలో డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో ఉండటంతో అధ్యక్ష బరిలో ఉంటానని ట్రంప్ ధీమాగా ఉన్నారు. తాజా తీర్పుతో ఆ ఆశలకు గండి పడింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్ అనర్హుడని కొలరాడో కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది.

2020 అధ్యక్ష ఎన్నికల అనంతరం క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి డొనాల్డ్ ట్రంప్ వల్లే జరిగిందని కొలరాడో కోర్టు తెలిపింది. అప్పుడు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. ట్రంప్ ఓడిపోవడానికి ఎన్నికల కమిషన్ కారణమంటూ 2021 జనవరి 6 వ తేదీన ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ఆ ర్యాలీ సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు అమెరికా పార్లమెంట్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే ట్రంప్ కారణంగానే క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిందని.. అందుకే ట్రంప్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఏడుగురు సభ్యుల బెంచ్ ప్రకటించింది. అమెరికాలో కొత్తగా ఎన్నికైన జో బైడెన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేందుకు ట్రంప్ కుట్ర చేశారని బలమైన సాక్ష్యాలు ఉన్నట్లు తీర్పు సందర్భంగా కోర్టు వెల్లడించింది. ఇక ఎన్నికల బ్యాలెట్ నుంచి డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించాలని కొలరాడో సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయనకు కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. అయితే ఈ తీర్పు కేవలం కొలరాడో రాష్ట్రం వరకు మాత్రమే పరిమితం అవుతుందని వెల్లడించింది. అంటే కేవలం కొలరాడో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించనున్నారు. అయితే మిగిలిన రాష్ట్రాలకు మాత్రం ఈ కోర్టు తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. దీంతో 2024 మార్చి 5 వ తేదీన కొలరాడోలో జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ పేరు ఉండదు. దీంతో 2024 నవంబరు 5 వ తేదీన జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అభ్యర్థిత్వంపై ఇది పెను ప్రభావం చూపించనుంది.

అయితే అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఒక అభ్యర్థిపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు.. ఈ తీర్పుపై అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌కు అవకాశం కల్పించింది. ఈ అప్పీల్‌కు వచ్చే ఏడాది జనవరి 4 వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు కొలరాడో సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో కొలరాడో స్టేట్ ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేస్తారా లేదా అనే నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ అటార్నీ.. సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమైంది.

# చైనాలో భారీ భూకంపం..

భారీ తీవ్రతతో సంభవించిన భూకంపం చైనాను తీవ్రంగా వణికించింది. ఈ ఘటనలో ఇప్పటికే చనిపోయిన వారి సంఖ్య వంద దాటిపోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వందలాది భవనాలు కుప్పకూలాయి. జనం ప్రాణ భయంతో పరుగులు తీసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తాజా భూకంప ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చారు. వాయువ్య చైనాలో భూకంపం సృష్టించిన భారీ విధ్వంసంతో ఎటు చూసినా శవాలే కనిపిస్తున్నాయి. భారీ ప్రకంపనల ధాటికి కొన్ని భవనాలు దెబ్బతినగా.. మరికొన్ని భవనాలు కుప్పకూలాయి. ఆ కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. ప్రజలను రక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అర్ధరాత్రి 11.59 గంటలకు వాయవ్య చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో భూకంపం సంభవించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

ఈ భారీ భూకంపం ధాటికి చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో ఇప్పటివరకు 111 మంది దుర్మరణం పాలైనట్లు చైనా మీడియా జిన్హువా వెల్లడించింది. మరోవైపు.. దాదాపు 200 మంది గాయపడినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ క్రమంలోనే చైనాలో



భూకంప పరిస్థితికి సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఆలౌట్ పరిశోధన, రెస్క్యూ ఆపరేషన్లు చేసి ప్రజలను రక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు తీసుకోవాల్సిన అన్ని సహాయక చర్యలను చేపట్టాలని రెస్క్యూ అధికారులను జిన్‌పింగ్ ఆదేశించారు. కూలిన భవనాల శిథిలాల కింద ఉన్నవారిని రక్షించాలని పేర్కొన్నారు. మరోవైపు.. చైనా భూకంప సహాయ ప్రధాన కార్యాలయం, అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ జాతీయ భూకంప.. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌ను గ్రేడ్ 2కు అప్‌డేట్ చేశాయి. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని చైనా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. గన్సు ప్రావిన్సులోని లాన్‌జౌకు 102 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని చైనీస్ మీడియా తెలిపింది. అర్ధరాత్రి సంభవించిన ఈ భారీ భూకంపం కారణంగా పలు ఇళ్లు, రోడ్లు, ఇతర నిర్మాణాలు కొన్ని దెబ్బతిన్నాయని.. మరికొన్ని కూలిపోయాయని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. ఇక భూకంపం భయానికి జనం పారిపోతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భూ ప్రకంపనల ధాటికి ఇళ్లు, అందులోని వస్తువులు కదలడం కూడా వీడియోల్లో కనిపిస్తోంది. ఇక పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడింది. ఇక అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నం అయింది. ఫైర్ అండ్ రెస్క్యూ డిపార్ట్‌మెంట్ 580 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది. 88 ఫైర్ ఇంజన్లు, 12 సెర్చ్ అండ్ రెస్క్యూ డాగ్‌లు, ఇతర సామాగ్రిని భూకంప ప్రభావిత ప్రాంతాల్లోకి తరలించారు. స్థానిక ఉన్నతాధికారులు ప్రభావిత ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భూకంప ప్రభావిత ప్రాంతం వైపు వెళ్లే అన్ని రకాల రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అథారిటీ వెల్లడించింది.



## ఇంట్లో పదార్థాలతోనే టూత్‌పేస్ట్...

మన ఆరోగ్యాన్ని కాపాడడంలో నోటి శుభ్రత కూడా చాలా ముఖ్యం. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలంటే మంచి టూత్‌పేస్టు ఎంచుకోవాలి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న టూత్‌పేస్టులన్నీ కూడా కెమికల్స్‌తో తయారైనవే. అలాంటి వాటి బదులు ఇంట్లోనే సహజ పదార్థాలతో టూత్‌పేస్టుని తయారు చేసుకోవచ్చు. పూర్తి వివరాలు తెలుసుకోండి.


ముందు రోజుల్లో.. ఇదివరకటి రోజుల్లో చాలా మంది నోటిని క్లీన్ చేసేందుకు వేప పుల్లలు, బొగ్గుపొడి, ఇతర పదార్థాలు వాడే వారు. అవి రాను రాను కష్టంగా ఉండేది. ఆ తర్వాత ఈజీగా దొరికే టూత్‌పేస్టులకి అలవాటు పడ్డాం. కానీ, ఇప్పుడు చాలా పేస్టులు కెమికల్స్‌తో తయారవుతున్నాయి.

కెమికల్స్ టూత్‌పేస్టుతో.. మనం ప్రతిరోజూ వాడే టూత్‌పేస్టుల్లో చాలా కెమికల్స్ ఉంటున్నాయి. ఇవి నీటి ద్వారా కడుపులోకి వెళ్ళి ఎన్నో ఆరోగ్య సమస్యలకి కారణమవుతున్నాయి. ఈ విషయం తెలియకుండానే మనం టూత్‌పేస్టుని వాడుతున్నాం.

వచ్చే సమస్యలు.. మనం మార్కెట్లో కొనుక్కుని వాడే టూత్‌పేస్టుల్లో కెమికల్స్‌తో పాటు ఓ రకమైన తీపి పదార్థం ఉంటుంది. వీటి వల్ల అవి తియ్యగా ఉంటాయి. అయితే, వీటిని వాడడం వల్ల దంత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దంతక్షయం, పళ్ళ సమస్యలు, చిగుళ్ళ సమస్యలన్నీ వస్తాయి. ఈ పేస్టు పిల్లలకి, పెద్దలకి ఎవరికీ మంచిది కాదని గుర్తుపెట్టుకోండి.మనమే ఇంట్లోనే ఏంచక్కా టూత్‌పేస్టుని వాడుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.



టూత్‌పేస్టు తయారీకి కావాల్సిన పదార్థాలు.. బేకింగ్ సోడా 4 టేబుల్ స్పూన్లు, కొబ్బరి నూనె 2 టేబుల్ స్పూన్లు, 10 నుండి 15 చుక్కల మింట్ ఆయిల్, ఉప్పు కొద్దిగా తయారు చేయడం ఎలా.. కంటెయినర్ తీసుకుని ఉప్పు, బేకింగ్ సోడా కలపాలి. అందులోనే 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె కలపండి. కొబ్బరినూనె ఉప్పు, బేకింగ్ సోడా రెండు పేస్టులా అయ్యేలా చేస్తుంది. ఇవి నేచురల్ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. తాజాదనం కోసం 10 నుండి 15 చుక్కల పిప్పరమెంట్ ఎసెన్షియల్ వేసి బాగా కలపండి. ఇంకేం పేస్టు సిద్ధమైనట్లే. అయితే, ఇది వాడే ముందుగా మీ డాక్టర్‌ని కలవండి. ఆ తర్వాతే ఈ నేచురల్ టూత్ పేస్టు వాడండి.





# మీ పిల్లలకు ఏడాదిన్నర దాటిందా..

చిన్నారుల వయస్సు పెరుగుతున్న కొద్దీ.. వారి పోషక, ఆహార అవసరాలు కూడా పెరుగుతుంటాయి. పిల్లల అభివృద్ధికి, పెరుగుదలకు ప్రతి నెలా వారి ఆహారంలో అందించాల్సిన పోషకాలనూ పెంచుతూ ఉంటాయి. పిల్లలు పెరిగేకొద్దీ వారి అభిరుచులు, ఆహార ప్రాధాన్యతలు మారుతూ ఉంటాయి. ఏడాదిన్నర వయస్సు దాటిన పిల్లలు రోజు మొత్తం ఆడుకుంటూ, అటూ ఇటూ తిరుగుతూనే ఉంటారు. వీళ్లు రోజంతా యాక్టివ్‌గా, ఉత్సాహంగా ఉండటానికి వారికి అవసరమైన పోషకాలను అందిస్తూ ఉండాలి. మీ చిన్నారికి ఏడాడిన్నర కంటే ఎక్కువ వయస్సు ఉంటే.. వారి డైట్‌లో ఎలాంటి ఆహారాన్ని చేర్చాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఈ వయస్సులోని పిల్లలు దాదాపు అన్న ఆహారాలను తినవచ్చు. మీ బిడ్డ ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండటానికి రోజుకు మూడు పూట్ల భోజనం, రెండు సార్లు హెల్తీ

**చిన్నారికి ప్రతిరోజూ కనీసం 1 కప్పు పండ్లు, 1 కప్పు కూరగాయలు పెట్టాలి. పండ్లు, కూరగాయలో మినరల్స్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని మెరుగుపరుస్తాయి, అన్నారోగ్యాలు దరిచేరకుండా రక్షిస్తాయి.**







బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్ ఇవ్వవచ్చు.

పాల ఉత్పత్తులు.. ఏడాదిన్నర వయస్సు ఉన్న పిల్లలకు.. వారి డైట్‌లో పాలు, పెరుగు, జున్ను, పాశ్చరైజ్డ్ చీజ్ వంటి ఏదైనా పాల ఉత్పత్తులను రోజూ ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు సర్వింగ్స్‌లో ఇవి వారికి అందిచవ్చని అంటున్నారు. మీరు వారికి హెల్తీగా, టేస్టీగా పాలు ఇవ్వడానికి మిల్క్ షేక్స్, స్ట్రాబెర్రీ షేక్, అంజీర్ మిల్క్ షేక్, ఆప్రికాట్ క్రీమ్ వంటివి పెట్టండి. వీటిని తినిపించిన తర్వాత పిల్లలలో ఏవైనా అలెర్జీ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వారికి ఇవి పెట్టడం మానేయండి. అమెరికన్ కాలేజ్ ఆఫ్ అలర్జీ, ఆస్తమా ఇమ్యునాలజీ ప్రకారం, మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో దాదాపు రెండు, మూడు శాతం మందిలో పాల అంటే అలెర్జీ ఉంటుంది.

తృణధాన్యాలు పెట్టండి.. ఏడాదిన్నర పిల్లలకు రోజుకు కనీసం 90 గ్రాముల తృణధాన్యాలను ఆహారంలో చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు. చక్కెర తక్కువగా ఉండే, ఫైబర్ ఎక్కువగా ఉండే తృణధాన్యాలను వారి డైట్‌లో చేర్చండి. ఓట్స్, రాగి, సజ్జలు, బియ్యంను వారికి ఆహారంగా ఇవ్వవచ్చు.

ప్రొటీన్.. ఏడాదిన్నర వయస్సు దాటిన పిల్లలకు వారి డైట్‌లో ప్రొటీన్ ఎక్కువగా చేర్చాలని నిపుణులు అంటున్నారు. ప్రొటీన్ చిన్నారుల ఎదుగుదలకు సహాయపడుతుంది. మీ చిన్నారులకు పౌల్ట్రీ, సీఫుడ్, బీన్స్, బఠానీలు, సోయా ఉత్పత్తులు, విత్తనాలు, నట్స్ చేర్చండి.

పండ్లు, కూరగాయలు.. మీ చిన్నారికి ప్రతిరోజూ కనీసం 1 కప్పు పండ్లు, 1 కప్పు కూరగాయలు పెట్టాలి. పండ్లు, కూరగాయలో మినరల్స్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని

# బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..

ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు కోసం బ్రీథింగ్ వర్కౌట్స్ చాలా హెల్ప్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల దృష్టిని మెరుగుపరచడమే కాకుండా, ఏకాగ్రతను కూడా పెంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచి బరువుని తగ్గించడంలో మీకు సాయపడే బ్రీథింగ్ వర్కౌట్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో వాటి వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

కపాలభాతి.. కపాలభాతి చేయడం వల్ల చాలా మంచి బెనిఫిట్స్ ఉన్నాయి. వీటిని చేయడం వల్ల మంచి పాజిటీవ్ రిజల్ట్స్ ఉంటాయి. జీర్ణ క్రియ పెరిగి జీర్ణ సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

నాడి శోధన.. శరీర కుడి, ఎడమ వైపులా బ్యాలెన్స్ చేయడంలో ఈ బ్రీథింగ్ వర్కౌట్ హెల్ప్ చేస్తుంది. బాడీని క్లెన్స్ చేస్తుంది. జీర్ణక్రియని ప్రేరేపించి కణాలకు ఆక్సిజన్ అందించి శరీరాన్ని పునరుద్ధరిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

భస్త్రికా ప్రాణాయామం.. బాడీ సెల్యూలార్ స్థాయిలో జీవక్రియను పెంచే శక్తివంతమైన బ్రీథింగ్ వర్కౌట్. ఇది వేడిని ఉత్పత్తి చేస్తుంది. శరీర శక్తిమార్గాలను తెరుస్తుంది. దీని వల్ల స్టబర్న్ ఫ్యాట్ కూడా కరుగుతుంది. దీని వల్ల మీ బాడీ, బ్రెయిన్‌కి ఎనర్జీ అందుతుంది.

అగ్నిసార క్రియ.. ఈ బ్రీథింగ్ వర్కౌట్ చేయడం వల్ల ఉదర కండరాలని బలపరుస్తుంది. ఇది జీర్ణ రుగ్మతలను





తగ్గించడంలో సాయపడుతుంది. పొత్తికడుపులో వేడి అగ్నిని ఉత్పత్తి చేయడం ద్వారా పొత్తికడుపులో అదనపు కొవ్వుని బర్న్ చేస్తుంది. ఇది బాడీలో ఆక్సిజన్



ప్రవహాన్ని పెంచి జీవశక్తిని పెంచుతుంది. ముందుగా నెమ్మదిగా ఊపిరి పీల్చుకుని నోరు మూయాలి. గొంతులో మెల్లిగా హమ్మింగ్ చేయాలి. మీ వేళ్ళలో ఈ ధ్వని యొక్క కంపనాలు అనుభూతి చెందడానికి ప్రయత్నించండి. ఇది జీవక్రియని మెరుగుపరుస్తుంది.

దీని వల్ల బాడీ ఫిట్‌గా మారుతుంది.





# పొట్టలో గడబిడే..!

వర్షాకాలంలో ప్రకృతి.. వర్షపు చినుకులు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. వర్షం కురిస్తే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ సీజన్‌లో టేస్టీ.. టేస్టీ.. ఫుడ్ తినాలనే కోరికలు ఎక్కువగా ఉంటాయి. అయితే, వర్షాకాలం ఆనందాన్నే కాదు.. రోగాలనూ వెంట తీసుకొస్తుంది. ఈ సీజన్‌లో అనారోగ్యాలు, అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలం తేమ ఎక్కువగా ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌ల పెరుగుదలకు అనువుగా ఉండే కాలం. ఇది మనం తీసుకునే ఆహార పదార్థాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. తేమ పెరగడం వల్ల, రోజూ తినే పండ్లు, కూరగాయలపైనా.. బ్యాక్టీరియా పెరుగుతూ ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది, జీర్ణ సమస్యలు ఎక్కువవుతాయి. వర్షాకాలం మీరు ఎలాంటి ఆహారాలకు దూరంగా ఉండాలో ప్రముఖ ఆయు ర్వేద వైద్యులు కపిల్ త్యాగీ మనకు వివరించారు.

అరటిపండ్లు.. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లను ఏ సీజన్‌లోనైనా తినవచ్చు, కానీ మీరు అరటిపండ్లను సాయంత్రం, రాత్రి పూట, ఖాళీ కడుపుతో తింటే మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో అజీర్ణం, దగ్గు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట అరటిపండ్లను తినకపోవడమే మంచిది. ఇది శరీరంలో కఫా దోషాన్ని తీవ్రం చేస్తుంది. శ్లేష్మం పెంచుతుంది. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువ. వర్షాకాలంలో అరటిపండు తినాలంటే.. ఉదయం పూట తినండి.



వంకాయ.. వంకాయలు బర్నింగ్ సెన్సేషన్, గ్యాస్ సమస్యను కూడా పెంచుతాయి, కాబట్టి వర్షాకాలంలో వంకాయలో కీటకాలు వేగంగా వృద్ధి చెందుతాయి. పొరపాటున మీరు వంకాయలతో పాటు ఈ కీటకాలను తింటే.. మీకు వాంతులు, దురద, అలెర్జీ, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంది. వంకాయలో ఆల్కలాయిడ్ ఉంటుంది. వర్షాకాలంలో దాని ఆమ్ల స్థాయి గణనీయంగా పెరుగుతుంది. ఇది శరీరానికి హాని కలిగిస్తుంది.



టమాటా, అల్లం.. వర్షాకాలంలో టమాటా ఎక్కువగా తింటే.. అజీర్ణం, గ్యాస్ సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే, దీనిలో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, అల్లం కూడా తక్కువగా తీసుకోవాలి. ఇది కడుపులో గ్యాస్, చికాకును పెంచుతుంది.

ఆకు కూరలు.. వర్షాకాలం పాలకూర, బచ్చలికూర వంటి ఆకు కూరలు తినే ముందు జాగ్రత్త వహించాలి. అధిక తేమ కారణంగా.. ఈ ఆకులపై బ్యాక్టీరియా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. వీటిని సరిగ్గా శుభ్రం చేయకుండా తీసుకుంటే.. జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. ఇవి వండే ముందు నీటితో బాగా శుభ్రం చేయండి.

క్రూసిఫెరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కుటుంబానికి చెందిన కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. అయితే, వర్షాకాలంలో తక్కువగా తీసుకుంటేనే మంచిది. ఈ కూరగాయలలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుం టుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది.

బెర్రీలు.. వర్షాకాలం స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ వంటి బెర్రీలలో ఫంగస్ గ్రోత్ ఎక్కువగా ఉంటుంది. కలుషితమైన బెర్రీలు తింటే జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

# మాడిన గిన్నెలని వీటితో తోమితే...

మనం సాధారణంగా వంట చేసినప్పుడు కొన్ని కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. వీటిని క్లీన్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి వాటిని ఈజీగా ఎలా క్లీన్ చేయాలో తెలుసుకోండి. గిన్నెలు తోమడం కష్టంగా ఫీల్ అవుతుంటారు చాలా మంది. అయితే, ఇవి ఎక్కువగా మాడిపోయి జిడ్డుగా ఉంటే వాటిని తోమడం మంటే మరీ చిరాగ్గా ఉంటుంది. కానీ, మన వంటగదిలోని కొన్ని చిట్కాలు పాటిస్తే సమస్యని దూరం చేస్తుంది.

నిమ్మరసం.. నిమ్మరసం కూడా మరకల్ని క్లీన్ చేయడంలో చాలా బాగా పనిచేస్తుంది. మరకలు ఉన్న పాత్రలకి నిమ్మరసం రుద్దండి. అలానే కాసేపు నానబెట్టండి. ఆ తర్వాత సబ్బుతో వాటిని క్లీన్ చేయండి. చూడండి మీ గిన్నెలు తళతళ మెరుస్తాయి.



టామాటో సాస్.. ఇక స్టీల్ పాన్స్‌ని క్లీన్ చేయడంలో టమాటో సాస్ బాగా పనిచేస్తుంది. ఓ చెంచా టమాట కెచప తీసుకుని మురికిగా ఉన్న బౌల్స్‌కి రుద్ది రాత్రంతా అలానే ఉంచండి. ఇందులోని యాసిడ్ మొండి మరకలని క్లీన్ చేస్తుంది.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలతో కూడా గిన్నెల్ని క్లీన్ చేయొచ్చు.






ఇందుకోసం ఉల్లిపాయ తొక్కల్ని నీటిలో వేసి మరిగించి 20 నుంచి 30 నిమిషాల పాటు ఉడికించాలి. తర్వాత ఈ నీరు పోసి డిష్ సోప్‌తో రుద్ది క్లీన్ చేయాలి.




వెనిగర్.. ఇక గిన్నెల్లో మురికిని క్లీన్ చేయడంలో వెనిగర్ చక్కగా పనిచేస్తుంది. ఓ కప్పు వెనిగర్ తీసుకుండి. దానిని పాన్‌లో వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే డిష్‌ని సబ్బుతో క్లీన్ చేయండి. దీని వల్ల సమస్య తగ్గుతుంది.

ఉప్పు, బేకింగ్ సోడా.. ఉప్పు, బేకింగ్ సోడాలని చక్కని క్లీనింగ్ ఏజెంట్ అని చెప్పొచ్చు. వీటిని వాడడం వల్ల మరకలు తగ్గుతాయి. వంట సోడా గిన్నెలపై ఉన్న మరకలని క్లీన్ చేస్తుంది. ఈ బేకింగ్ సోడాని నీటితో కలిపి పేస్టులా చేయాలి. తర్వాత పాన్‌ని ఈ పేస్ట్‌తో రుద్ది కాసేపు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి.



కార్బోనేటెడ్ డ్రింక్స్.. చాలా మంది కూల్‌డ్రింక్స్‌ని తాగుతుంటారు. కానీ, వీటిని క్లీనింగ్ సెక్షన్‌లోనూ వాడొచ్చు. వీటిని మాడిపోయిన గిన్నెల్లో పోసి బాగా ఉడికించాలి. ఉడికిన తర్వాత దించి డిష్ వాష్ స్క్రబ్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల కచ్చితంగా మాడిపోయిన గిన్నెలు చక్కగా క్లీన్ అవుతాయి.

# శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులు సర్వం సిద్ధం






**జనవరి 15 న లాటరీ విధానంలో లబ్దిదారులను ఎంపిక చేయనున్న గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి**

**ప్లాట్లు కేటాయించబడిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయింపు**

**అర్హులైన వ్యవసాయదారులకు, ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయింపులు జరుగుతాయి**

**అధునాతనమైన వసతులతో మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జనవరి 01**

శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులు పూర్తయాయ్యాని అర్హులైన వారికి లాటరీ విధానంలో ఈ నెల 15 న గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎంపిక చేయనున్నానారని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య, తుడా అధికారులు, ఇతర సంబందిత అధికారులతో కలసి శెట్టిపల్లి గ్రామ కమిటీలు, వ్యవసాయదారులు సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధం చేసామని, అర్హులైన అందరి వ్యవసాయదారులకు ప్లాటుదారులకు రెండు సెంట్లు తక్కువ లేకుండా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15 న లాటరీ పద్దతిలో గౌ. ముఖ్యమంత్రి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్లాట్ ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై రిజిస్ట్రేషన్ ఫీజుల సమస్యకు సంబంధించి గౌ.ముఖ్యమంత్రి కూడా కేబినేట్లో చర్చించి పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసే విధంగా అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన లబ్దిదారులకు అందించే రిజిస్ట్రేషన్ పత్రాలు పక్కాగా హద్దులతో సహా ముద్రించి ఇచ్చే విధంగా తుడా, రెవిన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఒక రోజున పండుగ వాతవరణంలో పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మోడల్ టౌన్ షిప్ కు సంబంధించి తుడా ద్వారా 65 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణంతో పాటు వాణిజ్య భవనాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీరు, విద్యుత్ , మరియు దేవాలయం, పార్కులు, శ్మశానవాటిక వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు .ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసుదేవనాయుడు ఎస్.ఈ క ృషా? రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు, %ాజుజూవీ% సంస్థ ప్రతినిధులు, డి టి రామచంద్ర వి ఆర్ ఓ ప్రసాద్, సర్వేయర్ రమేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.50 లక్షలు విరాళం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, జనవరి01.**



చెన్నైకు చెందిన శ్రీ పొన్నయ నాగేశ్వరన్ అనే భక్తుడు గురువారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

## టీటీడీకి 78 లక్షలు విలువ చేసే ఔషధములు విరాళం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, జనవరి 01.**



హైదరాబాద్ కు చెందిన త్రిశూల్ ఎంటరప్రైజర్స్ ప్రోప్రైటర్స్ చక్రధర్, శివరంజని ల తరపున టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకి విరాళం అందజేసిన బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావుఇంత భారీమొత్తంలో ఔషధములు టీటీడీకి విరాళంగా రావడం ఇదేమొదటిసారివిరాళమొచ్చిన మెడిసన్స్ ను టీటీడీ కేంద్రీయ వైద్యశాల, బర్డ్, స్విమ్స్ హాస్పిటల్స్ లో వినియోగం

## సామాజిక సేవాకుడు వ్యాపారవేత్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు కి

:నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన : సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 1 :**



ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త,శ్రీ లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, నందికొట్కూరు ఎరువుల వ్యాపార సంస్థ అధినేత గుజ్జుల గౌరీశ్వర నాయుడు మరియు ఆయన సతీమణి గుజ్జుల రామేశ్వరమ్మ కి నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని వారి స్వగ ృహంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ సందరరేగా సి.పి.ఐ. (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు, తాలూకా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కలిసి గుజ్జుల దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలోనే కాకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో కూడా మరింత పురోగతి సాధించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ప్రజా వైద్యశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ని, అలాగే పలువురు ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు టి. నరసింహులు, కాటేపోగు సామన్న, బి. రామక ృష?, డి. సోమప్ప, నల్లబోయ మధు, షికారీ మధు, మహిళా సంఘం నాయకురాలు ఎస్. బేబీ, ఎస్. ముత్తుజాబి, పి. మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరు గ్రామంలో మాండ్ర,గిత్త ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు...!







**- ఎమ్మెల్యేకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శుభాకాంక్షలు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జనవరి 1:**

2026 నూతన సంవత్సర సందరరేగా నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి మండ్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తో కలిసి మాండ్ర స్వగ ృహంలో నియోజకవర్గ టిడిపి శ్రేణులు నూతన సంవత్సర సంబరాలను గురువారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా మండ్ర, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో అదుృష్టమైన ఏడాది కావాలని ఆకాంక్షించారు.2026 సంవత్సరం అందరి జీవితాల్లో శాంతి, ఆనందం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు. మరింత బలమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గం లోని ప్రజలందరూ పాడిపంటలు, విద్య ,ఉద్యోగం ఉపాధిలో మరియు 2027 సంవత్సరం వరకు ఇలాంటి ఆటంకాలు జరగకుండా మూడు పూవులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నియోజకవర్గం అభివ ృద్ధి చెందుతుందని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు.
మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బందితో కలిసి మాండ్ర దంపతులకు మరియు ఎమ్మెల్యేకు భోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మకూరు డిఎస్పి ఆర్ఆర్ నాయక్ ఆధ్వర్యంలో నందికొట్కూరు టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ టి సుబ్రహ్మణ్యం రూరల్ ఎస్సైలు, టౌన్ ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర సందరరేగా కేక్ కట్ చేసి మాండ్ర దంపతులకు మరియు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో
నందికొట్కూర్ నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, కన్వీనర్లు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది,ప్రభుత్వాన్ని శాఖల అధికారులు సిబ్బంది, మండలల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటిన న్యూ ఇయర్ వైసీపీ సంబరాలు

వైసీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపిన డా. దారా సుధీర్



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 1 :**

నందికొట్కూరు వైసిపి ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్ కు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శ్రేణులు గురువారం పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో వైఎస్ఆర్సిపి కార్యాలయం లో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ సందరరేగా డాక్టర్ సుదీర్ దారా మాట్లాడుతూ
చిమ్మ చీకటిని తరిమికొట్టే సూర్య కాంతిలా... 2026 కొత్త సంవత్సరం మీ జీవితంలో అడ్డంకులన్నింటిని తొలగిపోయి నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. అనంతరం వైసీపీ శ్రేణులుతో కలిసి కేక్ కట్ చేసి వైసీపీ శ్రేణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జబ్బర్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్ భాష, మూడో వార్డు కౌన్సిలర్ అల్లూరి క ృష?,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

హైదరాబాద్:హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్నగర్, హయత్నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్మెట్ మండలం ఉండగా... అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్నగర్, శంషాబాద్ రూరల్

## మున్సిపల్ చైర్మన్కు శుభాకాంక్షల వెల్లువ

మున్సిపల్ కమీషనర్ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 1:**



నూతన సంవత్సరం (2026) పురస్కరించుకుని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ని మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామి రెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు అధికారులు చైర్మన్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మున్సిపల్ మేనేజర్ సుహ ృలత, డీఈఈ నాసీర్, ఏఈ దినేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి మరియు మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు చైర్మన్ పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ దాస్ సుధాకర్ రెడ్డి పట్టణ అభివ ృద్ధిలో అధికారులందరూసమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## అంబరాన్నంటిన న్యూ ఇయర్ వైసీపీ సంబరాలు



వైసీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపిన డా. దారా సుధీర్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 1 :**

నందికొట్కూరు వైసిపి ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్ కు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శ్రేణులు గురువారం పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో వైఎస్ఆర్సిపి కార్యాలయం లో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ సందరరేగా డాక్టర్ సుదీర్ దారా మాట్లాడుతూచిమ్మ చీకటిని తరిమికొట్టే సూర్య కాంతిలా... 2026 కొత్త సంవత్సరం మీ జీవితంలో అడ్డంకులన్నింటిని తొలగిపోయి నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. అనంతరం వైసీపీ శ్రేణులుతో కలిసి కేక్ కట్ చేసి వైసీపీ శ్రేణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జబ్బర్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్ భాష, మూడో వార్డు కౌన్సిలర్ అల్లూరి క ృష?,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరు దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 1 :**



గౌరు దంపతులు,పాణ్యం ఎమ్మెల్యే నంద్యాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి వెంకట్ రెడ్డి కి యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి కి అదేవిధంగా పురుషోత్తం రెడ్డి ప్రభాకర్ నాగిరెడ్డి తదితరులకు టిడిపి నాయకులు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడమైనది.అదేవిధంగా డైరెక్టర్ జి. నాగ ముని కి మిత్రులు శ్రేయోభిలాషులు అధికారులు వచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున శానిటరీ ఇన్స్పెక్టర్ కర్నూల్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాముడు బైరాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు రవికుమార్ ఎంజాయ్ క ృష?డు దానమయ్య చంద్రశేఖర్ ఉమాపతి రిటైర్డ్ ఎస్సై ప్రసాద్ మరికొంతమంది అభిమానులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పెళ్లి డేట్ ఫిక్స్...



కొన్నాళ్లుగా టాలీవుడ్ ఇండస్ట్రీలో రూమర్డ్ జంటగా కొనసాగుతోన్న రష్మిక మందానా , విజయ్ దేవరకొండ ఎట్టకేలకు ఈ ఏడాది నిశ్చితార్థంతో ఒక్కటైన విషయం తెలిసిందే. అయితే రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. 'గీతగోవిందం' సినిమా షూటింగ్ సందర్భంగా ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారగా మారిందని , అప్పట్నుంచి ప్రేమలో ఉన్నారనే వార్తలు ఎక్కువగా వినిపించాయి. ముఖ్యంగా వీరు ఎక్కడికి వెళ్లినా కలసి వెళ్లడం, వెకేషన్‌లను ఎంజాయ్ చేయడం.. ఒక్కొక్కసారి కలిసి మీడియా కంటపడడం లాంటి ఘటనలో వీరు రిలేషన్లో ఉన్నట్లు అందరూ కన్ఫామ్ చేసుకున్నారు. కానీ ఏ రోజు కూడా ఈ జంట తమ బంధాన్ని ఓపెన్ చేయలేదు. దీనికి తోడు న్యూయార్క్ లో జరిగిన ఇండిపెండెన్స్ వేడుకల్లో కూడా ఈ జంట కలిసి సందడి చేశారు. అయితే అప్పుడు కూడా ఈ జంట తమ బంధాన్ని రివీల్ చేయలేదు. రష్మిక మాత్రం ఎప్పటికప్పుడు హింట్ ఇస్తూ విజయ్ దేవరకొండనే వివాహం చేసుకోబోతున్నాను అంటూ హింట్ ఇచ్చేది. అంతేకాదు మొన్నామధ్య జరిగిన స్టూడెంట్స్ మీటింగ్లో తాను విజయ్ దేవరకొండనే వివాహం చేసుకుంటానని స్పష్టం చేసింది. దీంతో ఈ జంట ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా పెళ్లి డేట్ కూడా ఫిక్స్ చేస్తూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ చేస్తున్నారు. 2026 ఫిబ్రవరి 26వ తేదీన రష్మిక విజయ్ దేవరకొండ రాజస్థాన్లోని ఉదయపూర్ ప్యాలెస్ లో వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఈ వివాహానికి ఇరువురి కుటుంబ సభ్యులు అలాగే సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది నిజమా? లేక కేవలం ప్రచారమా అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా విజయ్, రష్మిక కొత్త ఏడాదిలో వివాహ బంధంతో ఒక్కటవుతారని ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

రష్మిక మందానా సినిమా కెరియర్ విషయానికి వస్తే.. ఈ ఏడాది ఏకంగా 5 చిత్రాలతో భారీ విజయాలను తన ఖాతాలో వేసుకొని అత్యధిక కలెక్షన్లు రాబట్టి రికార్డులు క్రియేట్ చేసింది. కొత్త ఏడాదిలో 'మైసా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. లేడీ ఓరియంటెడ్ చిత్రంగా వస్తున్న ఈ సినిమా నుండి ఇటీవల ఈమె ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేశారు. ఇక గత కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ దేవరకొండ ప్రస్తుతం రౌడీ జనార్ధన అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుండి కూడా ఇటీవల ఫస్ట్ లుక్ పోస్టర్ ను పంచుకున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందానా కలిసి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# దళపతి క్రేజ్




తమిళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో విజయ్ క్రేజ్ మరోసారి ప్రపంచానికి స్పష్టంగా తెలిసింది. సినీ కెరీర్‌లో చివరి చిత్రంగా తెరకెక్కుతున్న 'జన నాయగన్' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నటుడిగా మాత్రమే కాదు, రాజకీయ నాయకుడిగా కూడా విజయ్‌పై అభిమానుల్లో అపారమైన నమ్మకం ఉంది. ఇకపై సినిమాల్లో నటించనని విజయ్ ప్రకటించిన నేపథ్యంలో 'జన నాయగన్' సినిమా కేవలం ఒక చిత్రం మాత్రమే కాకుండా విజయ్ అభిమానులకు భావోద్వేగంగా మారింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా మలేషియాలో నిర్వహించిన ఆడియో లాంచ్ ఈవెంట్ చరిత్ర సృష్టించింది. మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లోని ప్రతిష్ఠాత్మక బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో డిసెంబర్ 27న జరిగిన ఈ వేడుకకు అభిమానులు పోటెత్తారు. భారతదేశం వెలుపల ఒక సౌత్ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్‌కి ఈ స్థాయిలో అభిమానులు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. దీంతో ఈ ఈవెంట్ అధికారికంగా మలేషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ వేడుకలో విజయ్ స్పందన అభిమానులను మరింత ఉద్రూతలూగించింది. స్టేడియం నిండా గర్జించిన అభిమానుల నినాదాలతో విజయ్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం అభిమానులను కదిలించింది.

"ఇంతకాలం నా సినిమాలను ఆదరించిన అభిమానుల కోసం నేను మరో 30 ఏళ్లు నిలబడతా. మీ కోసం, మీ సేవ కోసమే సినిమాలకు స్వస్తి పలుకుతున్నాను" అంటూ ఆయన పేర్కొన్నారు. త్వరలో తన రాజకీయ ప్రయాణం ప్రారంభం కానున్న నేపథ్యంలో, అభిమానులతో ఈ విధంగా మమేకం కావడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ మాటలతో స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. అభిమానుల కోరిక మేరకు విజయ్ డ్యాన్స్ చేసి అలరించారు.

# షాకింగ్ కామెంట్స్





తెలుగు సినిమా స్టార్ హీరోలు భారీ రెమ్యునరేషన్లు తీసుకుంటున్నారంటూ తరచూ సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోల్స్ వినిపిస్తుంటాయి. ఒక్కో సినిమాకు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్నారని, నిర్మాతలపై భారం పెడుతున్నారంటూ కొందరు అవగాహన లేకుండా కామెంట్లు చేస్తుంటారు. అయితే, అదే హీరోలు ప్రచారం లేకుండా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మాత్రం పెద్దగా చర్చ జరగదు. కెమెరాల ముందు కాకుండా, నిశ్శబ్దంగా సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తున్న సందర్భాలు చాలా అరుదుగా బయటకు వస్తుంటాయి. తాజాగా అలాంటి ఒక తెలియని నిజాన్ని టాలీవుడ్ టాప్ యాంకర్ సుమ కనకాల బయటపెట్టడంతో, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , రెబల్ స్టార్ ప్రభాస్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది.

ఇప్పుడు వైరల్‌గా మారింది. ఖమ్మంలో ఒక వృద్ధాశ్రమం నిర్మాణానికి పవన్ కళ్యాణ్, ప్రభాస్‌లు ఎంతో సహాయం చేశారని ఆమె వెల్లడించారు. తమతో పాటు మరికొందరు కూడా ఈ కార్యక్రమానికి తోడ్పడ్డారని, అయితే పవన్ కళ్యాణ్, ప్రభాస్ చేసిన సాయం ఎంతో విలువైనదని సుమ పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సంబంధించిన మరొక హృదయాన్ని తాకే విషయం కూడా సుమ వెల్లడించారు. ఆ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న పెద్దల యోగక్షేమాల కోసం ప్రభాస్ ప్రతి నెలా ఆర్థిక సహాయం పంపిస్తున్నారని తెలిపారు. ఎలాంటి ప్రచారం లేకుండా, ఎవరికీ తెలియకుండా ప్రభాస్ ఇలా నెలనెలా సహాయం చేయడం తనను ఎంతో కదిలించిందని సుమ అన్నారు. స్టార్ హీరోగా కోట్ల రూపాయల సినిమాలు చేస్తున్నప్పటికీ, సమాజంలోని వృద్ధుల బాధలను అర్థం చేసుకుని ఇలా చేయడం ప్రభాస్ మనసులోని దయా గుణాన్ని చూపిస్తుందని ఆమె కొనియాడారు.

కామెంట్లు చేస్తున్నారు. భారీ రెమ్యునరేషన్ల గురించి మాత్రమే మాట్లాడే వారు, ఈ హీరోలు ప్రచారం లేకుండా చేస్తున్న సేవలను పట్టించుకోకపోవడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు సినిమాల విషయంలో ట్రోల్స్ ఎదుర్కొంటూ, మరోవైపు సమాజానికి ఉపయోగపడే పనులు నిశ్శబ్దంగా చేయడం నిజమైన గొప్పతనమని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే, ప్రభాస్ నటించిన భారీ చిత్రం 'ది రాజా సాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చిలో థియేటర్లలో విడుదల కానుంది. సినిమాల పరంగానే కాదు, సేవా కార్యక్రమాల ద్వారా కూడా అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్న పవన్ కళ్యాణ్, ప్రభాస్.. రీల్ హీరోలే కాదు,రియల్ హీరోలని మరోసారి నిరూపించారు.

# సెకండ్ ఇన్నింగ్స్

నటుడిగా కెరీర్ ప్రారంభించి, నిర్మాతగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న బండ్ల గణేశ్ తరుచూ టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారుతుంటారు. సినిమాల్లో కమెడియన్‌గా కనిపిస్తూ ప్రేక్షకులను నవ్వించిన బండ్ల గణేశ్, ఆ తర్వాత నిర్మాతగా మారి భారీ బడ్జెట్ చిత్రాలు నిర్మిస్తూ ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించారు. అదే సమయంలో ఆయన చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎన్ని విమర్శలు వచ్చినా, వాటికి తనదైన శైలిలో స్పందిస్తూ బండ్ల గణేష్ ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. నటన, నిర్మాణం, వ్యక్తిగత వ్యాఖ్యలు అన్ని కలిపి బండ్ల గణేశ్ టాలీవుడ్‌లో ఒక ప్రత్యేక క్యారెక్టర్‌గా నిలిచారు. నిర్మాతగా బండ్ల గణేశ్ ప్రయాణం పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్‌తో మొదలైంది. రవితేజ హీరోగా 'అంజనేయులు'తో నిర్మాతగా పరిచయమైన ఆయన, ఆ తర్వాత పవన్ కళ్యాణ్‌తో 'తీన్ మార్' నిర్మించారు. ఈ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గబ్బర్ సింగ్'తో బండ్ల గణేశ్ కెరీర్ ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో బండ్ల గణేశ్ స్టార్ ప్రొడ్యూసర్‌గా మారిపోయారు. ఆ తర్వాత 'బాద్ షా', 'ఇద్దరమ్మాయిలతో', 'గోవిందుడు అందరివాడేలే' వంటి భారీ సినిమాలతో వరుస విజయాలు అందుకున్నారు. అయితే 2015లో వచ్చిన 'టెంపర్' తర్వాత బండ్ల గణేశ్ సినిమాలకు దూరమయ్యారు. రాజకీయాల్లో బిజీగా గడిపిన ఆయన తిరిగి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తానని గతంలోనే ప్రకటించారు. చెప్పినట్టుగానే ఇప్పుడు కొత్త నిర్మాణ సంస్థతో టాలీవుడ్‌లో మళ్లీ యాక్టివ్ అయ్యారు.

తాజా సమాచారం ప్రకారం, బండ్ల గణేశ్ 'బీజీ బ్లాక్‌బస్టర్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. ఇది ఆయనకు రెండో బ్యానర్ కాగా, ఈ బ్యానర్ ద్వారా హృదయాలను తాకే కథలు, ఎమోషనల్ స్టోరీలు, కొత్త టాలెంట్‌కు అవకాశం ఇస్తూ సినిమాలు నిర్మిస్తానని ఆయన తెలిపారు. ఈ సంస్థకు సంబంధించిన అధికారిక లోగోను కూడా విడుదల చేయడంతో సినీ వర్గాల్లో ఆసక్తి పెరిగింది



# అప్పల సూరిగా



రామ్ చరణ్ నటిస్తున్న రూరల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అప్పలసూరి పాత్రలో జగపతి బాబును పరిచయం చేస్తూ చిత్ర బృందం ఆయన ఫస్ట్-లుక్ పోస్టర్‌ను సోమవారం విడుదల చేసింది.

ఈ పోస్టర్‌లో జగపతి బాబు ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ఇది సినిమాలోని గ్రామీణ నేపథ్యానికి పర్‌ఫెక్ట్ యాప్ట్. చెదిరిన సాల్ట్ అండ్ పెప్పర్ జుట్టు మునుపెన్నడూ చూడని రీతిలో కనిపిస్తూ, తన రఫ్ లుక్‌కు మరింత వన్నె తెచ్చారు జగపతిబాబు. దారంతో కట్టిన విరిగిన కళ్లద్దాలు ఆ పాత్ర యొక్క కఠినమైన వ్యక్తిత్వాన్ని, అప్పలసూరి పాత్ర డెప్త్‌ని ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేశాయి. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్‌కీ ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు బుచ్చిబాబు డిజైన్ చేశారు. బోమన్ ఇరానీ పాత్ర కూడా సినిమాకు కీలకంగా ఉంటుందని అని మేకర్స్ చెప్పారు.

# వైవిధ్య భరితం



హీరో శ్రీ నందు 'సైక్ సిద్ధార్థ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్‌తో వస్తున్న దీనికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. జనవరి 1న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. నిర్మాత డి.సురేష్ బాబు మాట్లాడుతూ,'కొన్నిసార్లు చిన్న సినిమాలని ఆడియెన్స్ చాలా అద్భుతంగా థియేటర్స్‌లో ఆదరిస్తున్నారు. 'రాజు వెడ్స్ రాంబాయి, లిటిల్ హార్ట్స్' లాంటి కొన్ని సినిమాలకు బాగా ఆదరణ లభించింది. ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి కారణం డైరెక్టర్ వరుణ్ చాలా డిఫరెంట్‌గా సినిమాని ప్రజెంట్ చేశాడు. సినిమాని చూసిన వెంటనే తీసుకోమని చెప్పాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా తీశారు. సినిమా బాగుంటే ఆడియన్స్ కచ్చితంగా చూస్తున్నారు.

అలాగే టికెట్ రేట్స్ కూడా మేము దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఈ సినిమా టికెట్ ధర కేవలం 99 రూపాయలు మాత్రమే' అని తెలిపారు. "దండోరా'లో నా నటనకి చాలా మంచి అప్రిషియేషన్ వచ్చింది. ఈ సినిమా రిలీజ్‌కి ముందు అది నాకు మంచి బూస్ట్ ఇచ్చింది. 31 నైట్ డల్లాస్‌లో గీత స్పెషల్ షో అరేంజ్ చేసాము. అక్కడ గీతతో పాటు స్పెషల్ చూడాలని కోరుతున్నాను. 2026 తెలుగు సినిమా సైక్ సిద్ధార్థతో ప్రారంభం కాబోతుంది. చాలా ఆనందంగా ఉంది' అని హీరో శ్రీ నందు చెప్పారు. డైరెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, 'థియేటర్స్‌కి వచ్చి గట్టిగా కేకలు వేసి ఫుల్‌గా ఎంజాయ్ చేసే తెలుగు ఆడియన్స్‌కి ఈ సినిమా అంకితం. కనీసం 30 నిమిషాల పాటు నాన్ స్టాప్‌గా కేకలు వినిపిస్తాయి. అది మేము ప్రీమియర్స్‌లో కూడా చూసాం' అని అన్నారు. 'మళ్లీ సినిమాలు చేయాలనే ధైర్యం ఈ సినిమా ఇచ్చింది. జీవితంలో సెకండ్ ఛాన్స్ చాలా ఇంపార్టెంట్. ఇది కూడా నా కెరియర్‌లో ఒక సెకండ్ ఛాన్స్. ఇది న్యూ ఏజ్ ఫిలిం. అందరూ కనెక్ట్ అవుతారు' అని హీరోయిన్ యామిని భాస్కర్ చెప్పారు.

# యాక్షన్‌కి రియాక్షన్



టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ కంపోజర్స్‌లో ఎస్.తమన్ ఒకరు. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తోబిజీగా ఉన్నారు. ఓవైపు స్టార్ హీరోల సినిమాలకు సంగీతం సమకూరుస్తూనే, మరోపక్క మీడియం రేంజ్ మూవీలకి కూడా మ్యూజిక్ కొడుతున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్'. హారర్ కామెడీ జానంలో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కించడానికి డైరెక్టర్ మారుతి కష్టపడుతున్నారు. భారీ బడ్జెట్ తో హై టెక్నికల్ వ్యాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. ప్రభాస్ సినిమాకి తమన్ మ్యూజిక్ ఇవ్వడం ఇదే తొలిసారి. అందుకే సంగీతం అందరిలో అంచనాలు ఎక్కువ ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు, రెండు ట్రైలర్లతో మ్యూజిక్ ఎలా ఉండబోతోందని అభిమానులు ఓ ఐడియా కి వచ్చేశారు.

ఇటీవల జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తమన్ ని ప్రభాస్ ఆకాశా నికి ఎత్తేసిన సంగతి తెలిసిందే. ఈ లెవెల్ లో ఆర్ఆర్ ఇచ్చే మ్యూజిక్ డైరెక్టర్ ఇండియాలోనే లేరని కొనియాడారు. ది రాజాసాబ్ సినిమాని తమన్ చేతిలో పెడుతున్నామని అన్నారు. ఇదే విషయాన్ని ఓ అభిమాని గుర్తు చేస్తూ.. "మేము కూడా నీ చేతిలో పెట్టేశాం" అని పోస్ట్ పెట్టాడు. దీనికి తమన్ స్పందిస్తూ.. "తీసుకొచ్చి చెవుల్లో పెడతాను. ప్రశాంతంగా ఉండు" అని సమాధానమిచ్చారు. రాజా సాబ్ సౌండ్ థియేటర్లలో అద్భుతంగా వినిపిస్తుందని పేర్కొన్నారు. ఇలా తమన్ నెటిజన్ల ట్వీట్లను రీపోస్ట్ చేస్తూ.. వారి కామెంట్లకి రిప్లై పెడుతున్నారు.

ఈ పోస్టులు నెట్టింట వైరల్ అవు తున్నాయి. "ట్రైలర్ కె ర్యాంప్ అయ్యా మారుతి. ఆ మ్యూజిక్ ఏంట్రా మెంటల్ నా కొలికా" అని ఓ నెటిజన్ ట్వీట్ చేయగా.. దానికి తమన్ స్పందిస్తూ.. "థ్యాంక్స్ రా పిచ్చ నా పకోడా" అని రిప్లై ఇచ్చారు. "ఏం కొట్టావ్ అన్నా అసలు. మా ఫ్యాన్స్ తరపున సారీ. ఇప్పటి వరకూ నిన్ను చాలా మిస్ అండర్స్టాండింగ్ చేసుకున్నాం" అని మరో అభిమాని పోస్ట్ పెట్టగా.. "అన్నది తమ్ముళ్లేగా.. పర్లేదులే" అని బదులిచ్చారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.